# (అ)క్రమశిక్షణ

-సోమంచి ఉషారాణి



"క్రమ శిక్షణ! క్రమ శిక్షణ! క్రమ శిక్షణ! ఏమిటమ్మా క్రమశిక్షణ? అది క్రమశిక్షణ కాదు. అక్రమశిక్షణ! గట్టిగా నవ్వకూడదు, సరదాగా మాట్లాడకూడదు, ఆడుకోకూడదు, టీ.వి. చూడకూడదు, పాటలు వినకూడదు. అనవసరంగా ఎవరితో స్నేహం చేయకూడదు. ఎప్పుడూ చదువూ, చదువూ, చదువూ! ఆ మాట తప్ప వేరేది ఆయనకు రాదా?" 'నాన్న' అనడం కూడా ఇష్టం లేనట్లు విసురుగా అన్నాడు శ్రీహరి.

"అరెః కూల్ డౌన్ బాబూ! ఎందుకలా గొంతు చించుకుంటావు? మన మంచి కోసమేగా నాన్నగారు చెప్పేది. ఇప్పుడు మెడిసిన్‌లో సీటు వచ్చిందని నీకు గొంతు లేస్తోంది కానీ ఆయనలా ఉండబట్టేగా నీకు సీటు వచ్చింది. రేపు డాక్టరై రెండు చేతులా సంపాదిస్తుంటే...." శ్రీలేఖ అన్నగారికి నచ్చజెప్పబోయింది.

"నువ్వుండవే! పెద్ద ఆరిందాలా అన్నిటికీ కలగజేసుకుంటావు. నేను నీకన్నా పెద్దవాణ్ణని

మర్చిపోకు. అంతెందుకు? పొరపాటున ఏ వస్తువు అయినా ఉండవలసిన చోట కాక వేరే చోట పెడితే రుద్రావతారం ఎత్తుతారు. తడిటవల్స్, విడిచిన బట్టలు కనబడకూడదు. అలా వెళ్ళి ఇలా వచ్చేలోపే చదువుతున్న పుస్తకం మూసి షెల్ఫ్‌లో పెట్టాలి. నిజమే! ఎవరికైనా ఒక పద్ధతి, క్రమ శిక్షణా ఉండవలసిందే! అరే, ప్రతి విషయంలోనూ తిట్టటమే! మరీ ఇంత టూ మచ్చా?''

తల్లి మౌనంగా ఉండేసరికి మరీ చెలరేగిపోయాడు శ్రీహరి "బాగానే చదువుతున్నాము. మంచి మార్కులే వస్తున్నాయి కదా! ఇంకా ఫస్టు రాంకు రాలేదంటే? అందరూ తెలివైన వాళ్ళే ఉంటారా? కొందరికి ఒక్కసారి చదివితే చాలు! మరి కొందరు నాలుగు సార్లు చదివినా మర్చిపోవచ్చు. ఇంకొందరు చదివింది మర్చిపోవచ్చు. అంతమాత్రాన అందరూ ఇలా కాల్చుకుతింటున్నారా? లక్ కూడా ఉండాలి.''

"అయిపోయిందా? ఇంకేమైనా ఉందా?'' తల్లి నవ్వుతుంటే శ్రీహరికి ఆవేశం ఇంకా ఎక్కువైంది.

"అప్పుడే ఎక్కడైంది? ఇరవై ఏళ్ళుగా గుండెల్లో రగులుతున్న మంట అంత చప్పున చల్లారుతుందా? నువ్వు ప్రతి విషయానికీ ఆయన్నే సమర్థిస్తావు. నిన్ను ఏమడిగినా 'నాన్నని అడగండి, నాన్నకి చెప్పండి. నాన్నతో చెబుతాను.' అంటావుగానీ నీకో వ్యక్తిత్వం, స్వేచ్ఛా లేవా? అసలు నువ్వు పోస్టు గ్రాడ్యుయేట్ వేనా?''

"అన్నయ్యా! అమ్మనే ఎదిరిస్తావా?''

"నిన్ను కలగజేసుకోవద్దన్నానా? ఉన్న విషయం చెప్పడం ఎదిరించడం ఎలా అవుతుంది? నిజం ఎప్పుడూ చేదుగానే ఉంటుంది మా ఫ్రెండ్సందరూ హాయిగా నవ్వుతూ, తుళ్ళుతూ సినిమాలకూ, షికార్లకూ తిరుగుతారు. మేం మాత్రం అలా తిరగకూడదు. ఏమన్నా అంటే పగలూ, రాత్రీ ఆయన మీ కోసం కష్టపడుతున్నారంటావు. అందరి తల్లిదండ్రులూ కష్టపడటం లేదా? అలాగని అందరూ అడుగడుక్కీ ఆంక్షలు పెడుతున్నారా?

మేమూ పెద్ద వాళ్ళమయ్యాము. మాకూ మంచి, చెడూ విచక్షణ తెలుసు. అవసరమైతే ఇంటి పనులూ, బయట పనులూ చేస్తూనే ఉన్నాము. స్టేట్ రాంక్ రాకపోయినా మంచి రాంకే వచ్చింది. ఇంత కష్టపడి చదువుతున్నా ఇంకా చదువు, చదువూ అని పోరితే చదవాలనిపించదు సరికదా పిచ్చెక్కుతుంది.''

"చదువుకన్నా సంస్కారం ముఖ్యం. నాన్నగారిని తప్పు పట్టేంత గొప్పవాడివయ్యావా?'' సుధ సీరియస్‌గా అంది.

"ఈ మాటలు నా చిన్నప్పటి నుంచీ వినీ వినీ తల బొప్పి కట్టింది. మీ ఆయనకి మాత్రం చదువే ముఖ్యం'' ఈసడింపుగా అన్నాడు.

"హరీ!'' గట్టిగా అరిచింది సుధ. తండ్రన్న గౌరవం లేకుండా 'మీ ఆయన' అని ఈసడించుకోవడం క్షమించలేకపోయింది.

"అవునురా నేను చిన్నప్పటి నుంచీ చెబుతూనే ఉన్నాను. ఏం లాభం? నీ బుర్రకి ఎక్కితేనా? నీ చదువూ, సంస్కారం, మా క్రమ శిక్షణా, గురువుల బోధనా పెద్దలని ఎదిరించమని నేర్పాయా? రేపు మీరు గొప్పవాళ్ళయ్యాక మీకు పిల్లలు పుట్టి వాళ్ళు అభివృద్ధిలోకి రావాలని నువ్వు కోరుకున్నప్పుడు కానీ నాన్నగారి విలువ తెలీదు. ఏ తల్లిదండ్రులైనా కోరుకునేది బిడ్డల బంగారు భవిష్యత్తే!''

"మేము పెద్ద చదువులు చదివి, పెద్ద ఉద్యోగస్థులమైతే కట్నం బాగా వస్తుందనేగా!'' వ్యంగ్యంగా అన్నాడు శ్రీహరి.

"హరీ! నువ్విన్నాళ్ళూ అమాయకుడివీ, బుద్ధిమంతుడివీ అనుకున్నాను. నీ మనసులో మా మీద ఇంత దురభిప్రాయం నీలో పెరుగుతుందని ఊహించలేదు. మనుషుల మనస్తత్వాన్ని అర్థం చేసుకుని ఉంటావనుకున్నాను కానీ అపార్థం చేసుకుంటావనుకోలేదు. నీకు మీ తాతగారి గురించి చెప్పాలి. మీ నాన్నగారి పద్ధతి 'టూమచ్' అన్నావు. మీ తాతగారి వైఖరి చూస్తే ఏమీన్ వింటే 'త్రీమచ్' అంటావో, 'ఫోర్ మచ్' అంటావో'' సుధ శాంతంగా నవ్వింది.

### అందాల చౌదరి



ఈ మధ్య టాలీవుడ్‌లో అందాల సుందరి రాధికా చౌదరి విరుచుకు పడింది. చూడగానే బాలీవుడ్ భామలా అనిపించే రాధికా చౌదరి తెలుగు సినిమాలనే ఇష్టపడతాను అంటోంది. తాను ప్రపంచ దేశాలు తిరిగినా తెలుగు భాషలో తియ్యదనం తెలుగు సెంటిమెంట్సులోని గొప్పదనం మరిచిపోలేనంటోంది. అవునుమరి తెలుగుభాష అంటే అంతేమరి.

* * *

"ఓం భూః భూర్భువస్సువః తత్సవితరరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధీయోయోన ప్రచోదయాత్''

సంధ్యావందనం చేసుకుంటూ ఏదో జ్ఞాపకం వచ్చినట్లు "ఒరేయ్ ముండ మోపి! ఎక్కడ తగలడ్డావురా?'' అరిచారు విశ్వనాధ శాస్త్రిగారు.

"ఏమిటి నాన్నగారూ!'' అంటూ వచ్చాడు శంకరం.

"సంధ్యావందనం అయిందా?. అప్పుడే బడికి తగలెడుతున్నావు ఆ వెధవ గుడ్డ వేసుకుని'' కోపంగా అన్నారు శాస్త్రిగారు.

"సంధ్యావందనం చేశాను నాన్నగారూ! మీరు 'ముండ మోపి' అంటుంటే మా ఫ్రెండ్స్ విని, యం.యం (ముండ మోపి) అని వెక్కిరిస్తున్నారు. పైగా కొంచెం లావుగా ఉన్నానని 70 యం.యం. అంటున్నారు (ఆ రోజుల్లో 70 యం.యం. స్క్రీన్ కొత్తగా వచ్చింది. అందుకని అలా వెక్కిరించడం పిల్లలకు సరదాగా ఉండేది) ఈ మాటలంటున్నప్పుడు శంకరానికి ఉక్రోషంతో కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"ఒరేయ్ ముండమోపీ! రోడ్డు మీద ఏనుగు పోతుంటే కుక్కలు మొరుగుతాయి. అది పట్టించుకుంటుందా? నువ్వూ అంతే! ఏడిశావులే గానీ ఈరోజు అంజనేయులు గారింట్లో మనవడి అక్షరాభ్యాసం ఉందిట! చిన్నతంతేగా! నిన్ను పంపిస్తానని చెప్పాను. వెళ్ళిరా! కాస్త పౌరోహిత్యం అలవాటవుతుంది.'' ఆజ్ఞాపించారు.

"నేను... వెళ్ళను నాన్నగారూ! స్కూల్లో పరీక్ష ఉంది.'' నసిగాడు శంకరం.

"ఏమిట్రా సణుగుతున్నావు? ఆ గుడ్డలిప్పి పంచె కట్టు. మళ్ళీ మాట్లాడితే జుట్టు కత్తిరించి పిలక పెడతాను ముండమోపీ! పరీక్షట పరీక్ష! ఇప్పుడు నీకింత తిండి పెట్టేది ఆ పౌరోహిత్యమే అధిక ప్రసంగం మానేసి బయలుదేరు'' ఇక తన మాటకు తిరుగు లేదన్నట్లు ఆజ్ఞాపించి తిరిగి సంధ్యావందనం చేసుకోసాగారాయన!.

"అమ్మా! నువ్వయినా చెప్పమ్మా! శుభ్రంగా చదువుకోనీయకుండా పౌరోహిత్యానికి వెళ్ళమంటారేమిటి? మా ఫ్రెండ్సు వెక్కిరిస్తున్నారు, పరీక్ష కూడా ఉందమ్మా..... తల్లి దగ్గర గుడ్ల నీరు కుక్కుకున్నాడు శంకరం.

"నాయినా శంకరం! మీ నాన్నగారి సంగతి నీకు తెలియనిదేముంది? నీకు పరీక్షలు ఉన్నప్పుడు ముందే చెబితే వేరే మనిషిని పంపిస్తారు. అంతేకానీ ఇప్పుడు కుదరదంటే బావుండదు. వెళ్లిరా నాయనా!'' ఎంతో తీయగా, ఆప్యాయంగా, మెల్లిగా మాట్లాడటం సుభద్రమ్మగారికి పెట్టని ఆభరణం!

ఆవిడ భర్తకి పూర్తిగా వ్యతిరేకం. ఆయన

కోపానికీ తిట్లకీ మరొకరైతే ఎంతైనా గొడవ చేసేవారు. ఆవిడకు సహనం సహజ గుణం! భర్తకి ఏనాడూ ఎదురాడలేదు. పరుషంగా మాట్లాడటం కానీ, ఆవేశంగా, కోపంగా చూడడం కానీ ఎరుగదు. ఆవిడంత నిష్కపటీ, నిస్వార్థ పరురాలూ, మహా ఇల్లాలు మరొకరు లేరని ప్రతీతి! ఆవిడకున్న బంధు ప్రేమా, ఆపేక్షా చుట్టాల్లో విశేషంగా చెప్పుకుంటారు. తనకున్న దాంట్లోనే దానం చేసేది.

శాస్త్రిగారి కూతురు విషయానికి వస్తే ఆయనకి రమ ఒక్కతే కూతురయినా 'ఆడ' పిల్లగానే చూసేవారు. రమ తల్లిలాగే బుద్ధిమంతురాలూ, సహనశీలి! పెద్దల మాట కెదురాడరాదనీ, మెల్లిగా సౌమ్యంగా మాట్లాడాలనీ, గట్టిగా నవ్వకూడదనీ ఆమెకు ఉగ్గుపాలతో రంగరించి పోశారు.

ఒకప్పుడు ఆడపిల్ల పెద్దమనిషి కాకుండా పెళ్ళి చేయాలని నిబంధన ఉన్నా, తరువాత కాలంతో పాటు కొంత మారి, పెద్ద మనిషి కాగానే చదువు మానిపించి, పెళ్ళి సంబంధాలు చూడసాగారు. తల్లి దగ్గర వంటా పనీ నేర్చుకుంటోంది. ఆమెకింకా చదువుకోవాలని ఉన్నా తండ్రికి భయపడి పైకి ఏమీ చెప్పలేదు.

ఆడ పిల్ల నిచ్చేటప్పుడు తమకన్నా పైస్థాయి వాళ్ళకివ్వాలన్న నానుడి ననుసరించి అస్థిపరులైన కృష్ణారావు, పార్వతమ్మల పెద్దకొడుకైన రవికిచ్చి ఉన్నంతలో పెళ్ళి బాగానే చేశారు. అయితే పెళ్ళిలో అత్తగారూ, ఆడపడుచూ పెట్టిన పేచీలూ, సాధింపులూ చూశాక గానీ వాళ్ళెలాంటి వాళ్ళో అర్థం కాలేదు. బంగారం లాంటి పిల్లని అటువంటి ఇంట్లో ఇచ్చినందుకు సుభద్రమ్మ మనసులోనే కుమిలిపోయింది.



## ఎం కావాలో తెలుసు

టీ.వీ. రాజుని యన్టీఆర్ సోదరులు విపరీతంగా అభిమానించేవారు. ముఖ్యంగా మ్యూజిక్ సెట్టింగ్స్‌లో కూర్చుంటే సందడే సందడి! పాండురంగమహాత్మ్యం సినిమాకి హే కృష్ణా! ముకుందా... పాట చాలాకాలం ట్యూన్ ఓ.కె. అవ్వలేదు.

ఈ పాట సినిమాలో ఆరునిమిషాల పాటు సాగుతుంది. ఆరునిమిషాలు వింటే బోరుకొడుతుంది అని కొందరు పెదవ్విరిచేశారు. అయితే ఎన్టీఆర్ సోదరులు మాత్రం ససేమిరా ఒప్పుకోలేదు. మాక్కావలసింది ఇదే ఈ పాట విన్న ప్రతి ఒక్కరూ భక్తి ప్రపత్తులతో ఆ భగవత్ధ్యానంలో వుండిపోవాలి. అదే రసస్పందన కావాలి, అని పట్టుపట్టారు. ఆ పట్టుదలలోంచి పుట్టుకొచ్చిన పాటే 'హే కృష్ణా ముకుందా మురారి' పాట అంటుండేవారు. ఈరోజు అంత సమయం వెచ్చించేవారేరి?

శాస్త్రిగారు మాత్రం 'పెళ్ళిళ్ళలో ఇవన్నీ మామూలే' అన్నట్లు నిమ్మకు నీరెత్తినట్లు ఉండిపోయారు. పైగా వాళ్ళు సాధిస్తున్నరని పండగలకి కూడా కూతుర్నీ, అల్లుణ్ణీ పిలిచే వారు కాదు. అసలు ఆ మనుష్యులూ, వాళ్ళ పద్ధతులే ఆయనకి నచ్చలేదు. అటువంటి వాళ్ళ ఇంట్లో కూతురు ఎన్ని అవస్థలు పడుతోందోనని సుభద్రమ్మగారు బాధపడుతూంటే, 'వాళ్ళకి డబ్బుకి లోటు లేదు. కూతురు సుఖంగా ఉంటుందని మందలించేవారు.


శంకరం స్కూల్ ఫైనల్ అవగానే "చదివింది చాల్లేవోయ్ ముండమోపీ! కాలేజీ చదువులు చదివిన వారందరికీ ఉద్యోగాలు సిద్ధంగా ఉన్నాయా? అంతకన్నా కుల వృత్తే నయం. ఇంత తిండి పెడుతోంది. లేకపోతే దేనికీ కొరగాకుండా పోతావ్. మా కాలంలో పెద్దవాళ్ళు ఎలా చెబితే అలా విన్నాం కానీ ఇలా ఎదురు సమాధానాలు చెప్పలేదు" విశ్వనాథం గారి కేకలకు శంకరం బిక్క ముఖం వేశాడు.


అతనికి ఉక్రోషం, అభిమానం, ఆవేశం ఒక దానితో ఒకటి పోటీ పడ్డాయి. "నాన్నగారూ! నాకీ వృత్తి ఇష్టం లేదు. బాగా చదువుకుని ఏదైనా ఉద్యోగం చేస్తాను". అనే సాహసం లేదతనికి. నిజానికి ఆ రోజుల్లో నిరుద్యోగ సమస్య అంతగా లేదు. తల్లికి చెప్పినా ప్రయోజనం లేదని తెలుసతనికి.

అసాధ్యమైన దానిగురించి ఆవేదనా, ఆలోచనా అనర్థదాయకమని చదువుకి స్వస్తి చెప్పి, పౌరోహిత్యాన్ని చేపట్టాడు శంకరం. 'పండిత పుత్ర పరమ శుంఠ' అన్నదెవరో కానీ అది అందరి విషయంలోనూ నిజంకాదని నిరూపించాడు శంకరం. తండ్రిని మించిన తనయుడనిపించుకున్నాడు.

'పుత్రోత్సాహము తండ్రికి.... ' అన్న పద్యాన్ని నిజం చేసినా శాస్త్రిగారు తన ఆనందాన్ని ఎక్కడా బయటపడనివ్వలేదు. ఇంకా 'ఇలా అనాలి, అలా పలకాలి' అని తప్పులెన్నేవాడు. తల్లిదండ్రులు బిడ్డల్ని పొగిడితే ఆయుక్షీణమని ఆయన ఉద్దేశ్యం.

చెప్పిన మాట వింటుంది, పని పాటలు చేస్తుందని ఓ బడి పంతులు కూతుర్ని పెద్దగా చదువుకోకపోయినా శంకరంతో పెళ్ళి జరిపించారు శాస్త్రిగారు. కానీ కోడలు సత్యవతి గడుసుది. పెద్దా చిన్నా లేకుండా ఎంతమాటంటే అంతమాట అనేస్తుంది. పెళ్ళి చేశాక ఎలాంటిదైనా తప్పదుకదా!





## సేవాభావం

సినిమా ఇండస్ట్రీకి రాకముందే రామానాయుడు సాహసంగా కొన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేవాడట. ఇంట్లోవాళ్ళు ఏమనుకున్నా తన మనసులో అనుకుంటే చేసి తీరాల్సిందే. అలాగే 'కారంబేడు' లో బస్టాండ్, కల్యాణమంటపం, బోరింగు పంపులు, ఇంకా పేదవిద్యార్థులను చదివించడం ఇత్యాది కార్యక్రమాలను తలపెట్టి విజయవంతం అయ్యాడట. తాజాగా నరసాపురం అడవుల్లో అరవై ఎకరాల స్థలంలో అత్యాధునిక వసతులతో నిర్మించిన ఏజ్డ్‌హోమ్ చాలా ఆదర్శనీయంగా వుందట. జీవితంలో సేవాభావంతో సేవలందించడం ద్వారా పొందిన తృప్తి మరేవిధంగానూ పొందలేం అంటున్నారు నాయుడుగారు.

సుభద్రమ్మగారు శాంతమూర్తి కనుక సర్దుకుపోయేది కానీ మామా, కోడలికి అన్నిటికీ భేటీయే!

మామగారి దాష్టీకాన్ని భరించలేక సత్య వేరు కాపురం పెడదామని శంకరాన్ని పోరినా అతడంగీకరించలేదు.

"చూడు సత్యా! మా నాన్నగారి స్వభావమే అంత! ఆయనకు ఎంతమంది కొడుకులున్నారని వేరు కాపురం పెట్టడానికి! వాళ్ళని వదిలి పెట్టి వెళ్ళడం అనే ప్రసక్తే లేదు. మరోసారి ఈ ప్రస్తావన నా దగ్గర తేవద్దు. కన్నతల్లిలా ఆదరించే అత్తగారు లభించడం నీ అదృష్టమని మాత్రం చెప్పగలను" శంకరం సౌమ్యంగా, లాలనగా చెప్పిన తీరు సత్యకి భర్తమీద గౌరవం రెట్టింపై, అన్నిటికీ సర్దుకుపోవడం అలవాటు చేసుకుంది.

శాస్త్రిగారు తన మనవలూ, మనవరాళ్ళూ గట్టిగా ఏడవడం, అల్లరి, ఏ వస్తువైనా పాడు చేసినా సహించలేక పోయేవారు. వాళ్ళని ఎప్పుడూ తిడుతూ, కొడుతూ ఉండేవారు. వయసు పెరిగిన కొద్దీ కోపం, ఛాదస్తం పెరిగాయే కానీ తగ్గ లేదాయనకు. సత్య ఇటు పిల్లలకీ, అటు మామగారికీ మధ్య నలిగిపోయేది.

మనవల్ని కాన్వెంట్‌లో చేర్పినపుడు ఆయన చేసిన గొడవ ఇంతా అంతా కాదు. తను కాలేజీలో చదువుకోక పోయినా పిల్లల్ని పెద్దగా చదివించాలన్న కోరికను తీర్చుకున్నాడు శంకరం. కొడుకుని ఇంజనీరు, కూతుర్ని పి.జీ చదివించారు. ఆ కూతురే సుధ.

* * *

"అమ్మా! మీ తాతగారి స్వభావం నాన్నకెలా వచ్చింది?" కూతురు సందేహానికి సుధ నవ్వుకుంది.

"రకరకాలు మనుష్యులూ, వాళ్ళ స్వభావాలు చెప్పడమే నా ఉద్దేశ్యం. ఆ రోజుల్లో వాళ్ళు సర్దుకుపోయే వాళ్ళు. ఇప్పటి తరం ఎదురు తిరుగుతున్నారు. కోపిష్ఠులూ, శాడిస్టులూ, దుర్మార్గులూ, వ్యసనపరులూ ఇలా ఎన్నో రకాల మనస్తత్వాలు! అంతమాత్రాన తల్లిదండ్రులు బిడ్డల్నీ, బిడ్డలు తండ్రుల్నీ, భార్యలు భర్తల్నీ భరించకుంటే మన కుటుంబ వ్యవస్థ కుంటు బడుతుంది. ఈ సమాజం, ఈ దేశం ఇలా ఉండదు.

మా తాతగారి తిట్లకూ, దెబ్బలకీ చిన్నప్పుడు ఎంత ఏడిచామో, బాధపడ్డామో మీకిప్పుడు చెప్పినా అర్థం కాదు. మా నాన్నగారి అత్తయ్యల్నీ, మా అత్తయ్యనీ చదువు మానిపించడం తలచుకుంటే నాకు ఇప్పటికీ బాధగానే ఉంటుంది కానీ ఆ రోజుల్లో వాళ్ళది సహజంగానే భావించారు.

బహుశా మా నానమ్మంత కాకపోయినా ఆవిడ ఓర్పూ, నిదానమే నాకూ వచ్చాయేమో! మీ నాన్నగారికి నేను ఎదురు చెప్పను. అలాగే అన్నిటికీ సర్దుకుపోయే మనస్తత్వం అలవడింది. మీ నాన్నగారు ప్రతి పనికీ తప్పుపట్టినా ఆయన తత్వం అంతేనని సరి పెట్టుకున్నాను కాబట్టే మా మధ్య అనురాగ బంధం ఇంకా తెగిపోలేదు. నా వ్యక్తిత్వాన్ని, స్వేచ్ఛనీ ఆయనేమో కాదన లేదే!

నేను ఉద్యోగం చేస్తానన్నా ఆయనేమీ వద్దనరు. కానీ మా భవిష్యత్తే ముఖ్యమని భావించడమే కాక ఈ రోజుల్లో అవసరం లేని వాళ్ళు కూడా ఉద్యోగానికి ఎగబడటం వలనే నిరుద్యోగం ఇంతగా పెరిగిందని భావించడం వలననే నేను ఉద్యోగంలో చేరలేదు.

పిల్లల్ని దండించడం నాస్వభావం కాదు కనుక మీకు తండ్రి భయం ఉంటేనైనా శ్రద్ధగా చదువుతారనీ, చెడ్డ అలవాట్లు కావనే భావించాను తప్ప అది వ్యక్తిత్వాన్ని కోల్పోవడం అని నేను అనుకోలేదు. మీ నాన్నగారు అంత క్రమ శిక్షణతో పెంచడం వలనే మీకు రాంకు వచ్చిందనీ, చెడు స్నేహాలు లేవని సంతోషిస్తావో, అక్రమ శిక్షణ అని నిందిస్తావో నీకే వదిలేస్తున్నాను."

"అమ్మా! నన్ను క్షమించమ్మా! నువ్వు చెప్పింది నిజమే! ఇంకెప్పుడూ ఇలా మాట్లాడను" కన్నీళ్ళు పెట్టుకుంటున్న కొడుకుని సుధ దగ్గరకు తీసుకుంటుంటే 'అమ్మా! నాన్నగారి అక్రమ శిక్షణ వృధా పోలేదు' అని శ్రీలేఖ నవ్వుతుంటే శ్రీహరి చెల్లెల్ని కొట్టబోయాడు.

*

